క్లుప్తంగా

కర్మక్రియలకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం



ఆర్థిక సాయం చేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని వాగవేడు దళిత కాలనీకి చెందిన టి.రత్నమ్మ అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందింది. సోమవారం మృతురాలి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డిని పార్టీ కార్యాలయంలో కలిశారు. స్పందించిన ఆయన కర్మక్రియల నిమిత్తం రూ.10 వేలను వారికి అందజేశారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు సిలవనూరు వాసుదేవరెడ్డి, రాజారెడ్డి, శంకర్‌యాదవ్, ప్రసాద్‌యాదవ్ పాల్గొన్నారు.

వైఎస్సార్ టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుబ్రమణ్యం



వరదయ్యపాళెం: మండలంలోని గోవర్ధనపురం హైస్కూల్‌లో ఇంగ్లిష్ టీచర్‌గా పనిచేస్తున్న వై.సుబ్రమణ్యం తిరుపతి జిల్లా వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆయన ఆ యూనియన్ తిరుపతి జిల్లా అధ్యక్షురాలు ఎం.మునిశారద నుంచి నియామక పత్రాన్ని అందుకున్నారు. జిల్లాలో వైఎస్సార్ టీఎఫ్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

రూరల్ సీఐగా అజయ్‌కుమార్



శ్రీకాళహస్తి రూరల్: శ్రీకాళహస్తి రూరల్ సీఐగా అజయ్‌కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి సీఐ ఎంఆర్.కృష్ణమోహన్ రెండు రోజుల క్రితం బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలోకి అనంతపురం పీటీసీ నుంచి అజయ్‌కుమార్ బదిలీపై వచ్చారు. బాధ్యతల స్వీకరణ అనంతరం విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకోవడంతోపాటు వ్యవసాయ విద్యుత్ మోటార్లు చోరీలకు గురికుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఎస్‌ఐ వెంకటేష్ పాల్గొన్నారు.

వీధి లైట్లకు మరమ్మతులు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని పల్లమాల గ్రామంలో వీధి లైట్లకు సోమవారం సర్పంచ్ రమణమ్మ మరమ్మతులు చేయించారు. వెలగని వీధిలైట్లను తొలగించి కొత్తవి అమర్చారు.

వైభవంగా ఉరుసు



జెండాలను ఊరేగిస్తున్న గ్రామస్తులు

ఏర్పేడు: మండలంలోని కొత్తకండ్రిగలో సోమవారం రాత్రి నాగూరు మీరాస్వామి ఉరుసు ఉత్సవం వైభవంగా నిర్వహించారు. మతాలకు అతీతంగా గ్రామస్తులు నాగూరు మీరాస్వామి జెండాల వద్ద గంధం ఉంచి పూజలు చేశారు. రాత్రి జెండాలతో ఊరేగింపు చేశారు. కార్యక్రమంలో వార్డు సచివాలయ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు తోటకూర కోటేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్డెక్కిన మురుగు!

- పట్టించుకోని అధికారులు



రోడ్డుపై పారుతున్న మురుగునీరు

తొట్టంబేడు (శ్రీకాళహస్తి రూరల్): మండలంలోని తొట్టంబేడు–2వ సచివాలయ పరిధిలో నిత్యం కనిపిస్తున్న దృశ్యమిది! మండల పరిషత్ కార్యాలయానికి పక్కనే శ్రీకాళహస్తి–తడ రోడ్డు మార్గంలో శ్రీ లక్ష్మీ కామాక్షి కళ్యాణ మండపం వద్ద రోడ్డుపై మురుగునీరు పారుతోంది. ఇళ్లలోని వ్యర్థపు నీటిని కొంతమంది ఇలా రోడ్డుపై వదిలేస్తుండడంతో ఇది చిన్నపాటి కాలువను తలపిస్తోంది. ఫలితంగా ప్రధాన రోడ్డు మార్గంలో పారిశుధ్యం అధ్వానంగా ఉంటోంది. అయినా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలొస్తున్నాయి. ఇకనైనా దీనిపై దృష్టి సారించి, రోడ్డు మీదకు మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

‘ప్రజా సంకల్పయాత్ర’..చరిత్రాత్మకం



నారాయణవనంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

నారాయణవనం: ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా చూసి.. తాను ఉన్నానంటూ పేద, బడుగు, బలహీనులు అండగా నిలవడానికి ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన ప్రజా సంకల్ప యాత్ర ఒక చరిత్రాత్మక ఘట్టమని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. ఆ యాత్రకు నాలుగేళ్లు పూర్తయిన నేపథ్యంలో సోమవారం నారాయణవనంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి ఎమ్మెల్యే వేడుకలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ఇడుపులపాయ నుంచి ప్రారంభమైన ప్రజా సంకల్ప యాత్రలో పేదలు పడుతున్న కష్టాలను ప్రత్యక్షంగా చూసిన జగనన్న వారి సంక్షేమం కోసం నవరత్నాలతో పాటు పలు సంక్షేమ పథకాలను అమలు చేసిన గొప్ప ప్రజా నాయకుడిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఆ పాదయాత్ర స్ఫూర్తితో తామూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుదర్శనరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ సారకాయలు, ఎంపీపీ దివాకర్‌రెడ్డి పార్టీ వైస్ ఎంపీపీ శివశంకర్, నాయకులు సుధాబాబు, చిన్నదొరై, పొన్నుస్వామి, అన్నాదొరై, రాజారెడ్డి, మణిరెడ్డి, శరవణ, సారకాయలురెడ్డి, బాల, మోహన్, రమేష్, చీరాలయ్య పాల్గొన్నారు.

సత్యవేడులో..

సత్యవేడు: స్థానిక నేతాజీ రోడ్డులోని వైఎస్సార్ విగ్రహం సమీపంలో వైఎస్సార్ సీపీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు కేవీ. నిరంజన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర సయుక్త కార్యదర్శి ఏపీఎం బాలాజీ రెడ్డి, మాస్టర్ స్కూల్ చైర్మన్ కే. చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు సోమశేఖర్, బెల్లురమేష్, ఎంపీటీసీలు మోహన్‌రెడ్డి, శరవణన్, రమణయ్య, గురుప్రసాద్, పునిద కుమార్, సర్పంచులు రవి రెడ్డి, మధుసూదన్‌రావు, శేఖర్, రూబెన్, గోవిందస్వామి, జమ,శ్రీనివాసులు రెడ్డి, సురేంద్రరెడ్డి, సన్యాసయ్య, ఎంపీ రవి, చిన్నబ్బ, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

కేవీబీపురంలో..

కేవీబీపురం: మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రజా సంకల్పయాత్రకు నాలుగేళ్లు పూర్తవడం పురస్కరించుకుని పార్టీ మండల కన్వీనర్ గవర్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఎంపీపీ మునిలక్ష్మి, నాయకులు నందకుమార్, లాల్‌బాబు యాదవ్, సుబ్బరామనాయుడు, అయప్ప, గిరి, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.



పిచ్చాటూరులో..

బుచ్చినాయుడుకండ్రిగలో..

బుచ్చినాయుడుకండ్రిగ: స్థానికంగా వైఎస్‌ఆర్ విగ్రహానికి మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ అరణివిద్యానాథరెడ్డి పూలమాల వేసి కేక్ కట్ చేసి మాట్లాడారు. ప్రజా సంకల్ప పాదయాత్రలో సమస్యలను తెలుసుకుని, అధికారంలోకి రాగానే వాటి పరిష్కారానికి నవరత్నాలను అమలు చేసి, పేదల హృదయాల్లో దేవుడిగా జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి, వైస్ ఎంపీపీ మునికృష్ణారెడ్డి, జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శులు గోపాల్‌రెడ్డి, ఉగ్గుమూడి గురునాథం, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ గురవయ్య, ఎంపీటీసీ రవి, నాయకులు అజయ్‌కుమార్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, దేవదాసురెడ్డి, సంజీవయ్య, మునిరాజా, భాస్కరయ్య, తిరుపాల్, మోహన్, మీరారెడ్డి, సర్పంచ్ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



నాగలాపురంలో..

పిచ్చాటూరులో..

పిచ్చాటూరు: స్థానిక బైపాస్ కూడలి వద్ద ఉన్న వైఎస్‌ఆర్ విగ్రహాన్ని గజమాలతో అలంకరించి, కేక్ కట్ చేసి వైఎస్సార్ సీపీ నాయకులు సంబరాలు నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ కేటీ హరిశ్చంద్రా రెడ్డి, సర్పంచ్‌లు కేజీ రోస్ రెడ్డి, భూపతి, సతీష్, ఎంపీటీసీ సభ్యులు రమేష్ రాజు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ పాల పద్మనాభం, నాయకులు చలపతిరాజు, మోహన్, ముద్దుక్రిష్ణమరాజు, వెంకటేశన్, కేశవన్, జనార్ధన్, మునిరాజ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నాగలాపురంలో..

మండల కేంద్రమైన నాగలాపురంలో పాత బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని పూలమాలతో అలంకరించి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ అపరంజిరాజు, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు చిన్నదొరై, నాయకులు మహేష్ రెడ్డి, మోహన్ మొదలి, విజయ్‌కుమార్, జగదీష్ రెడ్డి, నారాయణ, అలగేశన్ తదితరులు పాల్గొన్నారు.



బుచ్చినాయుడుకండ్రిగలో..



సత్యవేడులో..



కేవీబీపురం కూడలిలో..



వరదయ్యపాళెంలో ..

వరదయ్యపాళెం: పార్టీ మండల కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి ప్రజా సంకల్పయాత్ర ప్రస్థానంపై మాట్లాడారు.మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు దామోదర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తిలక్‌బాబు, వైఎస్సార్‌సీపీ యూత్ కన్వీనర్ వినోద్ యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రమణయ్య, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ అబ్దుల్, సీనియర్ నాయకులు గిరిరెడ్డి, కొమిరి మాధవయ్య, గిరి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



కంచనపల్లెలో ప్రచారం చేస్తున్న నాయకులు

తొట్టంబేడు (శ్రీకాళహస్తి రూరల్): వైఎస్సార్ సీపీ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డిని గెలిపించాలని వైఎస్సార్ సీపీ నాయకుడు జలందకి మదన్‌మోహన్ రెడ్డి కోరారు. సోమవారం కంచనపల్లె, శివనాథపాలెం, చిట్టత్తూరు సచివాలయాల పరిధిలోని గ్రామాలలో ఎమ్మెల్సీ మండల ఇన్‌చార్జి కేతినేని వెంగళరావు ఆధ్వర్యంలో కరపత్ర ప్రచారం చేశారు. పట్టభద్రులను కలిసి ప్రథమ ప్రాధాన్యత ఓటును పేర్నాటికి వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో కంచనపల్లె సర్పంచ్ శ్రీరాములు రెడ్డి, అల్లయ్య, సుబ్రమణ్యం, రాజు ప్రకాష్, అశోక్, తీర్థరామన్, రాజశేఖర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ మద్యం విక్రేత అరెస్ట్

కేవీబీపురం: మండలంలోని ఆదరం (కాళంగి ఆదరం)లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని ఆదివారం అర్ధరాత్రి పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్‌ఐ సునీల్ తెలిపిన సోమవారం తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన పోలూరు సుబ్రమణ్యం (అంకయ్య) రెండు నెలలుగా గ్రామంలో అక్రమంగా అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో ఎస్‌ఐ అతడిపై దాడులు చేశారు. నిందితుడి ఇంట్లో 28 మద్యం బాటిళ్లను గుర్తించి స్వాధీనం చేసుకుని అతడిని అరెస్ట్ చేసి, కేసు నమోదు చేశారు. దాడుల్లో ఏఎస్‌ఐ లోకనాథం, హెడ్‌కానిస్టేబుల్ అమరనాథ్‌నా యుడు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే లక్ష్యం



గర్భిణులకు సీమంతం చేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

ఏర్పేడు: పేదల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని మునగలపాళెం, మూలకండ్రిగ, అరుంధతివాడ, కుమ్మరికండ్రిగ గ్రామాల్లో సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. 310 కుటుంబాలను కలిసి సంక్షేమ పథకాల గురించి వివరించారు. మూడున్నరేళ్లలో ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధి గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. స్థానికులు ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు, మురుగు నీటి కాలువలు, విద్యుత్ సమస్యలను ఎమ్మెల్యేకు నివేదించారు. సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వం ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తోందని, అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. శ్రీకాళహస్తి సీడీపీఓ శాంతిదుర్గ ఆధ్వర్యంలో గర్భవతులకు ఎమ్మెల్యే సీమంతాలు చేశారు.

అమరవీరుల స్థూపం వద్ద నివాళి

మునగలపాళెంలో అమర వీరుల స్థూపం వద్ద ఎమ్మెల్యే, విద్యార్థినులతో కలిసి నివాళులు అర్పించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇసుక మాఫియా స్వర్ణముఖి నదిలో 30 నుంచి 40 అడుగుల లోతు వరకు ఇసుకను తరలిస్తుండటంతో భూగర్భ జలాలు మట్టం పడిపోయి వ్యవసాయానికి ఇబ్బందులు పడుతున్నామని, న్యాయం కోసం ఏర్పేడు పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన 16 మంది రైతులు లారీ ప్రమాదంలో అసువులు బాశారు. 21 మంది రైతులు గాయపడ్డారు. అప్పట్లో వారి స్మారకార్థం ఆర్‌అండ్‌బీ రోడ్డు పక్కన అమరవీరుల స్థూపాన్ని గ్రామస్తులు నిర్మించారు. ఈ స్థూపం వద్ద ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ గున్నేరి కిషోర్‌రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య, వైస్ ఎంపీపీలు జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాసులు,కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గురవారెడ్డి, ఉపాధ్యక్షుడు రాజారెడ్డి, ఎంపీటీసీలు నాగరాజురెడ్డి, మునిరాజా, పార్టీ నాయకులు మోహన్ రావు, సుధాకర్, రమణయ్య యాదవ్, లోకనాథరెడ్డి, రాజశేఖర్, మోహన్‌రెడ్డి, సుధీర్‌కుమార్, దామోదరం రెడ్డి, జీపీ యాదవ్, సయ్యద్ కరీముల్లా, రాజేంద్ర, శ్రీధర్, కుప్పాల వెంకటేష్, శేఖర్ రాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా చెక్కుల పంపిణీ



వైఎస్సార్ బీమా మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

నారాయణవనం: మండలంలో 14 మంది లబ్ధిదారులకు లక్ష చొప్పున వైఎస్సార్ బీమా మంజూరు పత్రాలను సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అందజేశారు. ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం ఏటా బీమా ప్రీమియం వసూలు చేసేదని, కుటుంబ పెద్ద మృతి చెందితే కేవలం రూ.10 వేలను మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకునేదన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రీమియంను చెల్లిస్తూ కుటుంబ పెద్ద మృతి చెందితే అంత్యక్రియలకు రూ.10వేలను ఇవ్వడంతోపాటు ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి మరో రూ.90 వేలను నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాకు జమ చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దివాకర్‌రెడ్డి, ఎంపీడీఓ గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రెండు పంచాయతీల్లో గడప గడపకు..

మండలంలోని కీళగరం సచివాలయ పరిధిలో వెత్తలతడుకు, కీళగరం పంచాయతీలలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నిర్వహించారు. సంక్షేమ ఫలాల బుక్‌లెట్లను ఇంటింటా ఆయన ప్రజాప్రతినిధులతో కలిసి అందజేసి ప్రజలతో మాట్లాడారు.

ఎమ్మెల్యే దృష్టికి సమస్యలు

తాగునీటికి ఇబ్బంది పడుతున్నామని వెత్తలతడుకు మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడారు. మంజూరైన 4 వేల లీటర్ల సామర్థ్యమున్న ఓవర్‌హెడ్ ట్యాంకును సకాలంలో పూర్తి చేయించాలని ఆదేశించారు. ఏఎడబ్ల్యూలో రాళ్లు తేలిన వీధుల్లో సీసీ రోడ్లు వేయాలని, కీళగరం దళితవాడలో మురుగునీరు వెళ్లే మార్గం లేక దుర్గంధం చిమ్ముతోందని, కాలువలను నిర్మించాలని, పక్కా గృహాలను మంజూరు చేయించాలని నిర్మాణానికి కోరారు. కార్యక్రమం జెడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు కోనేటి సుమన్‌కుమార్, ఎంపీపీ దివాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సుదర్శనరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ సారకాయలు, సర్పంచులు రామ్మూర్తి, సాయిరవి, సుబ్రమణ్యంరెడ్డి, ధర్మలింగం, గుణశేఖర్, నాగూరు, ఎంపీటీసీ సభ్యులు రవి, సొన్నుస్వామి, సింగిల్‌విండో చైర్మన్ ఊరప్ప, ఎంపీడీఓ గుణశేఖర్, తహసీల్దార్ ప్రమీల, పార్టీ నాయకులు, కార్యర్తలు మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఈ రోజు

నేడు ‘ప్రజా సంకల్పయాత్ర’ సంబరాలు

శ్రీకాళహస్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడి హోదాలో ప్రజాసంకల్పయాత్ర పూర్తి చేసి నాలుగేళ్లు పూర్తయిన నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు వైఎస్‌ఆర్ సీపీ కార్యాలయంలో సంబరాలు నిర్వహించనున్నారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారు.

పాడి రైతులకు ప్రోత్సాహకాలు

పట్టణానికి చెందిన శ్రీకాళహస్తి కో–ఆపరేటివ్ పాల సరఫరా సంఘం ఆధ్వర్యంలో పాడి రైతులకు ప్రోత్సాహకాలు పంపిణీ చేయనున్నట్టు ఎమ్మెల్యే కార్యాలయం సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి హాజరు ముఖ్య అతిథిగా హాజరవుతారు.

సామాజిక తనిఖీల గ్రామసభలు

ఏర్పేడు: మండలంలోని వివిధ గ్రామాల్లో రెండో రోజు సోమవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీల గ్రామ సభలు నిర్వహించారు. అంజిమేడు, కందాడు, ముసలిపేడు, పల్లం, మడిబాక, చింతలపాలెం, బండారుపల్లె, పాపానాయుడుపేట, మేర్లపాక, గుడిమల్లం, కుక్కలగుంట గ్రామాల్లో చేసిన 16 రకాల ఉపాధి హామీ పనులను16 మంది డీఆర్పీలతో కూడిన సామాజిక తనిఖీల బృందం పరిశీలించింది. తనిఖీల్లో తేలిన అక్రమాలను గ్రామ సభలో ఆయా పంచాయతీల డీఆర్పీలు నివేదించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు తాతేకాల్వ మోహన్‌రెడ్డి, శ్రీదేవి, గంగాధరం, ఏపీఓ దేవరి, పంచాయతీ కార్యదర్శులు, డీఆర్పీలు పాల్గొన్నారు.

క్రీడా వస్తువుల వితరణ



క్రీడా వస్తువులు అందజేస్తున్న శిరీష

ఏర్పేడు: మండలంలోని పంగూరు, బండారుపల్లె ఉన్నత పాఠశాలకు సోమవారం ప్రగతి సంస్థ క్రీడా వస్తువులను అందజేసింది. ప్రగతి సంస్థ మండల కన్వీనర్ శిరీష, సిబ్బంది ప్రభాకర్, రాజేశ్వరి, సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

‘శ్మశానం దారి కబ్జా కాలేదు’



శ్మశానానికి వెళ్లే మార్గం

రేణిగుంట: మండలంలోని గుత్తివారిపల్లెలో శ్మశాన వాటిక దారి కబ్జా కాలేదని, ప్రతిపక్షాలకు చెందిన కొందరు పనిగట్టుకుని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని గుత్తివారిపల్లి రైతులు పేర్కొన్నారు. గ్రామ శ్మశాన వాటిక దారిని కబ్జా చేసి రోడ్డు వేయడానికి ప్రయత్నిస్తున్నారని ఇటీవల కొందరు విమర్శలు చేయడంపై సోమవారం రైతులు ఘటన స్థలం వద్ద మీడియాకు వాస్తవాలు తెలియజేశారు. ఈ దారి శ్మశానానికే కాకుండా 150 ఎకరాల పొలాలకు సైతం వెళ్లడానికి అనువుగా ఉందన్నారు. కేవలం రెండు కుంటలు ఉన్న శ్మశానాన్ని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి చొరవతో గ్రామానికి చెందిన సింగిల్‌విండో అధ్యక్షుడు గణేష్ రెడ్డి ఎకరం వరకు తీర్చి అభివృద్ధి చేశారని, సొంత నిధులతో బోరు వేయించినట్లు చెప్పారు. అయితే ఈ మార్గంలో ఓ రియల్టర్ భూమిని కొనుగోలు చేసి తన పరిధిలో గోడ నిర్మించుకున్నాడని, ఈ మార్గంలో సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించి అభివృద్ధి చేయడానికి పూనుకుంటే కొందరు ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఒలంపియాడ్‌లో ప్రతిభ



శ్రీకాళహస్తి: స్థానిక శ్రీరామ్‌నగర్ కాలనీలోని శ్రీచైతన్య విద్యార్థులు ఒలంపియాడ్ పరీక్షల్లో ప్రతిభ చాటారు. ప్రిన్సిపాల్ జె.ఈశ్వరయ్య మాట్లాడుతూ, జాతీయస్థాయిలో జరిగే ఈ ఒలంపియాడ్ పరీక్షల్లో 158మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 2వ లెవల్‌కు చేరారన్నారు. కార్యక్రమంలో ఏజీఎం శ్రీనివాసులు, డీన్ సుబ్రహ్మణ్యం, ఇన్‌చార్జిలు కల్పన, జానకి, రవికుమార్, రామలక్ష్మి,, ఏవో సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతపై అవగాహన



విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

తొట్టంబేడు (శ్రీకాళహస్తి రూరల్): తొట్టంబేడు మండల వైద్యాధికారి డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో సోమవారం కంచనపల్లెలో «ఫ్యామిలీ డాక్టర్» కార్యక్రమం నిర్వహించారు. తొలుత ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు హెల్త్ సూపర్‌వైజర్ కామరాజు వ్యక్తిగత, పరిసరాల శుభ్రత, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల గురించి వివరించారు. అనంతరం కంచనపల్లె, దళితవాడలో దోమలు, లార్వాల నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై వైద్య, ఆరోగ్య సిబ్బందితో అవగాహన కల్పించారు. అలాగే పిల్లలకు ఉన్ని దుస్తులు ధరించడం,కాళ్ళకు షాక్స్ వెయ్యడం లాంటి జాగ్రత్తలను తెలియజేశారు. కార్యక్రమంలో ఏఎస్‌ఎం రాజ్యలక్ష్మి, ఆశా కార్యకర్తలు వనమ్మ, జయంతి, క్రిష్ణమ్మ పాల్గొన్నారు.

పల్లమాలలో ‘ఫ్యామిలీ డాక్టర్’



హెల్త్ క్లినిక్ వద్ద రోగులతో నాయకులు, వైద్య సిబ్బంది

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని పల్లమాల గ్రామ సచివాలయ అవరణలోని వైఎస్‌ఆర్ క్లినిక్‌లో సోమవారం ఫ్యామిలీ డాక్టర్ వైద్యసేవలు అందించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి జొన్నగోపాల్‌రెడ్డి, సర్పంచ్ రమణమ్మ, పచ్చాలమ్మ ఆలయ చైర్మన్ నిరంజన్‌రెడ్డి ప్రారంభించారు. డాక్టర్ మాధవి మాట్లాడుతూ, ఫ్యామిలీ డాక్టర్ విధానంతో గ్రామంలోని పేదలందరికీ ఉచితంగా వైద్యం అందుతుందన్నారు. ప్రతి నెలా వైద్యులు రెండుసార్లు వైఎస్‌ఆర్ క్లినిక్ సందర్శించి, రోగులను పరీక్షిస్తారన్నారు. ఈసీజీ, రక్తపరీక్షలు చేస్తారని, అవసరమైన పక్షంలో టెలీ మెడిసన్ ద్వారా స్పెషలిస్టుల వైద్యసేవలు కూడా అందుతాయని, దీనిని గ్రామీణులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్లు ప్రసన్న, విజయలక్ష్మి, ఆదిలక్ష్మమ్మ పాల్గొన్నారు.

జిల్లా ఇన్‌స్పైర్ అవార్డులకు నలుగురి ఎంపిక



ఎంపికైన విద్యార్థినులు

శ్రీకాళహస్తి రూరల్: విద్యార్థులలో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఇన్‌స్పైర్ అవార్డులకు తమ స్కూలు నుంచి నలుగురు విద్యార్థినులు ఎంపికయ్యారని రాజగున్నేరి జెడ్పీ హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు గోపాలకృష్ణన్ సోమవారం తెలిపారు. ఈ నెల 7న ఆన్‌లైన్‌లో నిర్వహించిన పోటీలలో హైస్కూలుకు చెందిన సబిత, లక్ష్మి, రోషిణి, సోనీకుమారి..విద్యుత్ పొదుపు, నీటి పొదుపు, వాతావరణంలో మార్పులు అంశాలపై పోటీల్లో పాల్గొన్నట్లు హెచ్‌ఎం చెప్పారు. వీరికి సైన్సు ఉపాధ్యాయిని ధనలక్ష్మి గైడ్‌గా వ్యవహరించారు.

క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు స్పందన



స్క్రీనింగ్ పరీక్షలు చేస్తున్న డాక్టర్ భార్గవ్

ఏర్పేడు: మండలంలోని పాపానాయుడుపేట పీహెచ్‌సీలో ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ, తిరుపతి వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్‌డ్ టాటా ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన 58 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లలిత, పాపానాయుడుపేట పీహెచ్‌సీ డాక్టర్ హర్షవర్ధన్, ఆకాంక్ష స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి రవిబాబు, టాటా ట్రస్ట్ డాక్టర్ భార్గవ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి ముందస్తు సంబరాలు



వివిధ వేషధారణలో విద్యార్థులు, విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సీఐ అంజూయాదవ్

శ్రీకాళహస్తి: పట్టణంలోని సరస్వతి శిశుమందిర్‌లో సంక్రాంతి పండుగ ముందస్తు వేడుకలను నిర్వహించారు. 1వ పట్టణ సీఐ అంజూయాదవ్, ఎంఈవో భువనేశ్వరి ముఖ్యఅతిథులుగా హాజరై సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు వివిధ వేషధారణలో ఆకట్టుకున్నారు. ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వివాదాస్పద భూమిలో ఎవరూ ప్రవేశించొద్దు



అకిసింపాళెం వద్ద ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేస్తున్న తహసీల్దార్

వరదయ్యపాళెం: మండలంలోని అకిసింపాళెం గ్రామంలో ఇరువర్గాల మధ్య వివాదానికి కారణమైన భూమి ప్రభుత్వానికి చెందినదని, ఈ భూమిలోకి ఎవరూ ప్రవేశించరాదని తహసీల్దార్ గౌరిశంకరరావు హెచ్చరించారు. సోమవారం ఆయన అకిసింపాళెం వివాదాస్పద భూమిని పరిశీలించారు. ప్రభుత్వ భూమిగా హెచ్చరిక బోర్డును పాతారు. నిబంధనలను అతిక్రమించి ఎవరైనా ఈ భూమిలో ప్రవేశిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వీఆర్వో మధుసూదనరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.